సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
సోమవారం 18 నవంబర్ 2024 : పేజీలు 8

# గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం..

వల్లూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పుష్పగిరి పుణ్యక్షేత్రం వద్ద పెన్నా నదిలో గల్లంతయిన రెడ్డిపల్లి గణేష్ (27) మృతదేహం లింగంపల్లి వద్ద లభ్యమైందని కమలాపురం సీఐ రోషన్ తెలిపారు, ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం కార్తీక్ పౌర్ణమి సందర్భంగా కార్తిక దీపాలు పెట్టడానికని కుటుంబ సమేతంగా పుష్పగిరి పుణ్యక్షేత్రానికి వెళ్లి పెన్నా నదిలో గల్లంతయిన గణేష్ ఆదివారం సిద్ధవటం మండలం లింగంపల్లి పెన్నా నది ఒడ్డున మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు..



# అరాచకానికి పరాకాష్ట

- హిందూ స్మశాన వాటిక ప్రహరీ ధ్వంసం
- ప్రభుత్వ నిధులతో వైసిపి హయాంలో నిర్మించిన వైనం
- రాత్రికి రాత్రి ధ్వంసం చేసిన దుండగులు
- ఫిర్యాదు చేసిన సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ
- స్మశాన వాటికల జోలికి వస్తే ఖబర్దార్ అంటున్న హిందూ సంఘాలు





**అరాచకానికి పరాకాష్ట అంటే ఎలా ఉంటుందో తెలుసా ఒక్కసారి రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట స్మశానం సమీపంలో వంశమైన ప్రహరీ గోడను చూస్తే అర్థమవుతుంది. రాత్రికి రాత్రి ప్రహరీ గోడలను ధ్వంసం చేయడం, వాటిని పూర్తిగా చదును చేసి వెళ్లిపోవడం చూస్తుంటే మరి స్మశానాలకు సంబంధించి కూడా ఉన్న నిర్మాణాలను ఎటువంటి భయము లేకుండా, చట్టాలను పరిగణలోకి తీసుకోకుండా ఇష్టారాజంగా రెచ్చిపోతున్నారంటే మరి పరిస్థితి ఏంటో అర్ధం చేసుకోవచ్చు. ఇంతకీ స్మశాన వాటిక ప్రహరీని ధ్వంసం చేసింది దుండగులా లేక రాజకీయ రాబందులో తెలియదు కానీ గ్రామ ప్రజలు, హిందూ మనోభావాలను మాత్రం బాగా దెబ్బతీశారు.**




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్ అందరం చని పోతే స్మశానానికి వెళ్తాం, కానీ కొంతమంది మాత్రం స్మశానంలోనే కబ్జాలతో కాలయాపన చేయాలని, అసలు స్మశానాలే లేకుండా చేయాలని, స్మశానాలకు రక్షణ లేకుండా చేయాలని కంకణం కట్టుకొని అర్ధ రాత్రులు దెయ్యాల కంటే వేగంగా స్మశాన వాటికలపై దాడులు చేస్తుంటారు. అలాంటిదే ఆదివారం పుల్లంపేట మండల కేంద్రంలోని హిందూ స్మశాన వాటికలో చోటుచేసుకుంది. హిందూ స్మశాన వాటిక రక్షణ కోసం వైసిపి ప్రభుత్వం హయాంలో దాదాపు 7 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో ప్రహరీని నిర్మిస్తే, ఆ నిర్మాణాన్ని ఆదివారం కొందరు దుండగులు పూర్తిగా కూల్చేసి చదును చేసేసారు. మరి వారికి ఏమి అంత అవసరం వచ్చిందో తెలియదు కానీ పుల్లంపేట గ్రామంలో ఉన్న ప్రజలను, ముఖ్యంగా హిందువులకు ఈ ఘటన తీవ్ర మనస్థాపాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే ఇప్పటికే స్మశానం ఉన్న స్థలంలో ఎంపీడీవో భవనం, కొత్తగా రైతు భరోసా కేంద్రం, డంపింగ్ యార్డ్ నిర్మించడంతో రోజురోజుకీ స్మశానం చిన్నది అయిపోయింది. దీనికి తోడు తోపు పోరంబోకులను అడ్డగోలుగా దోచుకునేందుకు కొందరు తీవ్ర ప్రయత్నాలు చేస్తుండడంతో గ్రామస్తుల వినతి మేరకు గత ప్రభుత్వంలో ప్రభుత్వం నిధులతో 150 మీటర్ల మేర ప్రహరీ గోడను నిర్మించారు. పూర్తిగా నిర్మించేందుకు నిధులు లేకపోవడంతో మధ్యలో ఆపేశారు. అయితే టిడిపి ప్రభుత్వం వచ్చాక మిగిలిన ప్రహరీని పూర్తి చేసేందుకు టిడిపి నాయకులు వద్దకు వెళ్లే లోపే గతంలో నిర్మించిన హిందూ ప్రహరీ స్మశాని వాటిక గోడ పూర్తిగా నేలమట్టం చేయడంతో మరీ ఇంత అరాచకమా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

**పోలీసులకు ఫిర్యాదు చేశాం : సర్పంచ్ శ్రీనివాసరెడ్డి**

వైసిపి ప్రభుత్వంలో హిందూ స్మశాన వాటిక రక్షణ కోసం లక్షలాది రూపాయలు నిధులు వెచ్చించి ప్రహరీ గోడను ఏర్పాటు చేశా మని, ఇంకొంత నిర్మాణం జరపవలసి ఉన్న నిధుల కొరతతో తాత్కా లికంగా నిలిపివేసామని, అయితే ఎవరు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారో, ఎవరు ఏ ప్రయోజనాలతో హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడను కూల్ చేశారో తెలియదు కానీ ఎన్నో రోజుల నుండి పుల్లంపేట ప్రజల ఆకాంక్షల మేరకు స్మశానానికి రక్షణ 4లో

## ప్రమాదాల అంచున

# కలసపాడు బ్రిడ్జి !!

కలసపాడు, మేజర్న్యూస్. వైయస్ఆర్ కడప జిల్లా కలసపాడు మండలంలోని పురాతన ఎగువ సగిలేరు బ్రిడ్జి ప్రమాదాలకు అంచున ఉందని దానిపై ప్రభు త్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని తగిన మర మ్మత్తులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. వైఎస్ఆర్ కడప జిల్లా చివరి మండలం కలసపాడు నుండి ప్రకాశం జిల్లా సరిహద్దు అయిన గిద్దలూరు ప్రాంతాన్ని కలుపుతూ ఉన్న రహదారి తారు రోడ్డులో ప్రయాణికులు వాహనదారులు సదరు బ్రిడ్జిపైన ప్రయాణం చేసేటప్పుడు భయంతో వణికి పోతున్నారు. సదరు బ్రిడ్జి ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించినప్పటికీ రాకపోకలు సజావుగా జరుగు తున్న బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ గాని కడ్డీల నిర్మాణం గానీ కంచగాని లేకపోవడం వల్ల చీకటి పడితే ప్రయాణికుల గుండెల్లో అలజడి మొదలవుతుంది నిత్యం స్కూటర్లలో సైకిలలో ట్రాక్టర్లు జీవులు బస్సు లారీలు పాదచారులు 6లో



# జగన్ రాజు నా...మజాకా

సభ్యత్వాలలో రాష్ట్రంలో పార్లమెంట్ రెండోస్థానం
ఎన్నికలలో మెజార్టీ విజయాలు
కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో
పనితీరే ప్రామాణికం ...తెలుగుదేశం బలోపేతమే ధ్యేయం
విజయకేతానికి అడ్డాగా చమర్తి
రాజంపేట పార్లమెంట్లో దూసుకుపోతున్న వైనం



ఆయనను చూస్తే ఎవరికైనా మర్యాద ఇవ్వాలి అనిపిస్తుంది, ఎందుకంటే ఆయన చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి నాయకుడిని కార్యకర్తలు ఆప్యాయంగా పలకరిస్తారు. రాజకీయాల్లో ఉన్నాం కదా అని ఎలా పడితే అలా ప్రవర్తించరు. ఎందుకంటే వారిది గొప్ప విద్యా వ్యవస్థ ఉన్న కుటుంబం. అందుకే ఆయన రాజకీయంలోకి వచ్చిన అతి కొద్ది రోజులలోనే ప్రత్యేక గుర్తింపుతో పాటు అధిష్టానం వద్ద కూడా మంచి పరపతిని సంపాదించారు. కాబట్టే హేమాహేమీలు ఉన్న ఆయనకు ఏకంగా జిల్లా అధ్యక్ష పదవినీ టిడిపి కట్టబెట్టి పోయిన ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాలను గెలిపించే బాధ్యతను కూడా ఆయన చేతిలో పెట్టింది. అధిష్టానం పెట్టిన అన్ని బాధ్యతలు సంపూర్ణంగా నెరవేర్చి జగన్ రాజా మజాకా అనేలా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. మరి టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు లోను ఆ పార్లమెంటు రెండవ స్థానంలో ప్రస్తుతానికి ఉండి అతి త్వరలో మొదటి వెళ్లేందుకు జోరుగా ముందుకు వెళుతుంది. మరి అన్ని విధాలా పార్టీకి సమర్ధునిగా పని చేస్తూ, కార్యకర్తలకు అండగా నిలుస్తున్న రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అంటే అధిష్టానం లోను ప్రత్యేక అభిమానం నెలకొని ఉంది.


# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ సీనియర్ సిటిజన్ ఆలమూరు వెంకటస్వామి అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం పోరుమామిళ్ల గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్లాస్టిక్ కవర్ల వినియోగం మానుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం విద్యార్థులకు దేశభక్తి గేయాలు, కవుల గురించి వక్తృత్వపు పోటీలు నిర్వహించారు. విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజు బహుమతులు అందజేస్తామని లైబ్రేరియన్ ఆఫ్రిది తెలిపారు. ఈ పోటీలలో నిహారిక,ఆఫ్రిన్,అవంతిక, జావీద్, యశ్విత తదితరులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు సంజీవ్ రెడ్డి, బాషా,రంగనాయకులు, పీర్ బాషా, సుబ్రమణ్యం,రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఏవి రమణారెడ్డి ధర్మల్ కర్మాగారంలో ప్రాంతీయ నూతన కార్యవర్గ ఎంపిక



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ జిల్లా ఆర్టీపీపీ ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్య క్షులుగా ఎస్.నూన్‌బాషా ప్రాం తీయ కార్యదర్శిగా పి.ఓబులేసు ఎన్నికయ్యారు. ఆదివారం ప్రాంతీయ కార్యాలయం ముందు 16 ప్రాంతీయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశా నికి ఎన్.రాము అధ్యక్షత వహించారు.ఏఐటీయూసీ యూనియన్ సిద్ధాంతాలు నచ్చి పర్మినెంట్ ఉద్యోగులు పలువురు ఉద్యోగులు హాజ రయ్యారు. వారికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య కండువా వేసి సాదరంగా ఆహ్వానించడం జరిగిం ది. జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్ నరసింహ ప్రాంతీయ కోశాధికారిగా వి. వంశీ ప్రాంతీయ వైస్ ప్రెసిడెంట్ జమాల్ బాషాను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా పెదనపాటి ఓబులేసు మాటాడుతూ ఆర్టీపీపీ లో ఏఐటీయూసీ బలోపేతం కోసం కృషి చేస్తానని, నామీద ఉంచిన నమ్మకనికి ధన్య వాదములు తెలుపుతూ కార్మికుల సమస్యలు మేనేజ్మెంట్ దృష్టి కి తీసుకొని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.సాంబశివారెడ్డి కాంటాక్ట్ వర్క్స్ నాయకులు మరియు శివన్న,దస్తగిరి, శివరాం, బదుళ్ళారెడ్డి పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌కు పదకొండవేలు ఆర్థిక సాయం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని మల్లికార్జున గ్రామానికి చెందిన శివ అనే ఫోటోగ్రాఫర్ 10 రోజుల క్రితం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా అదుపుతప్పి కింద పడ్డారు దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల మండల పరిధిలోని నల్లబడ్డపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 1992-93 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు శివుడు ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి ఆదివారం వారి కుటుంబ సభ్యులకు 11000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు .ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని చాటుకోవాలని కోరారు.

# దోమల నియంత్రణకు నీటిలో గంబూసియా చేపలు విడుదల

## సబ్ యూనిట్ అధికారి : సిద్ధయ్య



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండలంలోని అంకాలమ్మ గూడూరు చెరువులో మరియు బలపనూరు గ్రామము లోని చెరువులో దోమల నియంత్రణ కొరకు దోమ లార్వాను ఆహారంగా తీసుకునే గంబూసియా చేప పిల్లలను విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి:సిద్ధయ్య మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:నాగరాజు, జిల్లా మలేరియా అధికారి:శ్రీమతి మనోరమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని, వర్షాకాలం సీజన్ లో సహజంగానే దోమలు విజృంభిస్తుంటాయని, ఈ సీజన్‌లో దోమల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా డెంగ్యూ తో పాటు విష జ్వరాలు ప్రబలుతూ ఉంటాయి. అందుకనే ప్రభుత్వ అధికారులు సిబ్బంది దోమలు నియంత్రించేందుకు వాటిని నాశనం చేసేందుకు ఈ సీజన్ లో చెరువులు చిన్నచిన్న కుంటల్లో నీటి నిల్వలు ఉండే ప్రదేశంలో గంబూసియా చేప పిల్లలను వదులుతుంటారు. ఇవి దోమల లార్వాను తిని పేరుగుతాయి. ఈ చేపలకు ఆకలి ఎక్కువ అందువల్ల కొంచెం వయసు వచ్చిన గంబూసియా చేపలు రోజుకు సుమారుగా 150 కి పైగా దోమల లార్వాలను తినగలవు, దీంతో దోమలు పెద్దగా అవ్వకముందే చనిపోతాయి ఈ గంబూసియా చేపలు తో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఆడ చేప 7 సెం.మీ. మగ చేప 4 సెం.మీ.ఉంటుంది. పిల్ల చేపలు 8 నుంచి 9 మి.మీ. వరకు ఉంటాయి. ఈ చేపలు నీటిలో వేగంగా కదులుతూ నీటిపై ఉండే జ్వరాలకు కారణమైన దోమల లార్వాను హరించి వేస్తాయి. దీని ద్వారా దోమల నియంత్రణ జరుగుతుందని సిద్దయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు సుచరిత, గంగాదేవి ఆశా కార్యకర్త శివ కామేశ్వరి పాల్గొన్నారు.

# వర్షానికి నెల వాలిన వరి పంట

## ఆవేదన చెందుతున్న రైతన్నలు



చెన్నూరు, మేజర్‌న్యూస్: ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చే సమయంలో తుపాను ప్రభావంతో మబ్బులు కమ్ముకొని కురుస్తున్న వర్షానికి వరిపంట నేలకూలింది.వర్షం దాటికి వరి పంట నెల కూలడంతో రైతులు లబోదిబోమంటున్నారు.మండలంలోని కె.సి కెనాల్ కింద చిన్నమ్మాచుపల్లి,చెన్నూరు,గోపవరం గ్రామాల్లో గత 3 నెలల క్రితం వరి పంటలను సాగు చేశారు.కొద్ది రోజులైతే పంట చేతికి వస్తుంది.అలాంటి తరుణంలో తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి వారిపై నేల వాలింది.చెన్నూరు మండల వ్యాప్తంగా దాదాపు 400 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారు.దాదాపు వరి అంత వెన్ను దశలో ఉంది తుపాను,పొగ మంచు దాటికి ఎక్కడ వరి వెన్నులు దెబ్బతింటాయో అని రైతులు మధన పడుతున్నారు.ఎకరాకు రూ 40 వేలు ఖర్చు చేసి వరి పంటను సాగు చేసినట్లు రైతులు అంటున్నారు.వాన దాటికి వరి నెల పడడంతో తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన చెందుతున్నారు.వరి పంటను కాపాడుకొంటూ వచ్చే తరుణంలో వర్షం వలన తమకు నష్టం కలిగిందని రైతులు వాపోతున్నారు.వర్షం కారణంగా నష్ట పోయిన వరి పంట సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా యర్రగుంట్ల శాఖ గ్రంథాలయంలో ఆదివారం పిల్లలకు దేశ నాయకుల గురించి తెలిపి, వారి యొక్క క్రమశిక్షణ, వారి యొక్క అకంటిత దీక్ష పట్టుదల గురించి విద్యార్థులకు తెలిపి, పిల్లలందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని, నాయకుల అడుగుజాడల్లో ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదాం

## సర్వసభ్య సమావేశంలో: ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:అధికారులు ప్రజా ప్రతినిధుల అందరి సహకారంతో మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి పేర్కొన్నారు, ఆదివారం నాడు స్థానిక మండల ప్రజా పరిషత్ సభా భవనంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయి బాబు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు,ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల మండల అభివృద్ధి ఆగిపోయిందని,ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు చందనంగా తయారైందని విమర్శించారు,కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ఒకవైపు అభివృద్ధిని మరొకవైపు సంక్షేమన్ని కొనసాగిస్తున్నామన్నారు,ఈ సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుకున్న ఏజెండా ప్రకారం వచ్చే సర్వసభ్య సమావేశం నాటికి అర్హత ఉన్న సమస్యలను పరిష్కారమయ్యే విధంగా చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ చాంద్ బాషా, మండల డిప్యూటీ తాసిల్దార్ రోనాల్డ్ శామ్యూల్,ఇరిగేషన్ ఇంచార్జ్ డి ఈ,జగదీశ్వర్ రెడ్డి, ప్రాథమిక వైద్యాధికారి రాఘవేంద్ర,విద్యుత్ అధికారులు రమణ, విద్యా శాఖ అధికారులు వెంకటరామిరెడ్డి,రమాదేవి సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు టిడిపి మండల కన్వీనర్ టివి కృష్ణారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు నజీర్, భాస్కర్ రెడ్డి, గోపాల్, రెడ్డి శంకర్ రెడ్డి, ఆర్ఎస్ బ్రదర్ వీర కుమార్ రెడ్డి,పీరు ప్రసాద్, జేబీవుల, తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని నగిరిగుట్ట మంగళ వీధి నందు డ్రైనేజ్ నుండి చాలా మురుగు నీరు పొంగి ప్రవహించడంతో ఆ ప్రాంతవాసులు దుర్వాసనతో ఇబ్బందికర పరిస్థితిలో ఉండడం జరుగుతుందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు మాట్లాడుతూ చిన్నపాటి వర్షం కురిసిన రోడ్లపై నిలవడం జరుగుతోందని, అదేవిధంగా డ్రైనేజీ నుండి మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో దుర్వాసన వెదజల్లుతోందని వాటి వలన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నందున సంబంధిత అధికారులు త్వరితగతిన డ్రైనేజ్ సమస్యలు పూర్తి చేయాలని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు.

# సత్తాచాటిన మదనపల్లె యూత్ కరాటే విద్యార్థులు

## అభినందించిన మహాగురు సోకేసార్ కే.అనంతన్

మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : ప్రతిభతోపాటు పతకాలు సాధించి నప్పుడే కరాటే విద్యార్థులకు తగిన గుర్తింపు వస్తుందని ఒకినోవా గోజురియో కరాటే డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ కే.అనంతన్ పేర్కొన్నారు. ఈ నెల 16వ తేది శనివారం తమిళనాడు రాష్ట్రం ఊటీ అన్నా స్పోర్ట్స్ ఇండోర్ స్టేడియంలో జరిగిన రైజింగ్ గోజు కరాటే స్కూల్ ఆధ్వర్యంలో 2వ అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2024 పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాగురు సోకేసార్ కే.అనంతన్ హాజరయ్యారు.ఇందులో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు సత్తాచాటరు.ఛాంపియన్‌షిప్‌లో 13 సంవత్సరాల కటా విభాగంలో ఎస్.కాలేషా మస్తాన్ ప్రథమస్థానం, 18 సంవత్సరాల కటా విభాగంలో ఎస్.మహాబల్ రహిమాన్ ప్రథమ స్థానంలో నిలిచారు. 6 సంవత్సరాల కటా విభాగంలో డి.ఏ.హేమాంష్ ప్రథమ స్థానంలో రాణించగా,13 సంవత్సరాల కటా విభాగంలో కె.చరణ్ తేజ ప్రథమ స్థానం సాధించారు.12 సంవత్సరాల కటా విభాగంలో ఎస్.మహమ్మద్ హైమాన్ ద్వితీయ స్థానం,10 సంవత్సరాల కటా విభాగంలో కె.ధనుష్ కుమార్ రెడ్డి తృతీయ, 16 సంవత్సరాల కటా విభాగంలో ఎస్.జైత్ర మాధుర్ తృతీయ స్థానం,7 సంవత్సరాల కటా విభాగంలో ఎం.అమీన్ అబ్దుల్లా తృతీయ స్థానం అందుకున్నారని యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఎఆర్.సురేష్ వెల్లడించారు.విద్యార్థులకు ఒకినోవా గోజురియో కరాటే డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ కే.అనంతన్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు, బ్లాక్‌బెల్ట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. 6 సంవత్సరాల అతి చిన్న వయసులో డి.ఏ.హేమంష్



షోడాన్ 1వ డిగ్రీ బ్లాక్ బెల్ట్ సాధించగా,10 సంవత్సరాల కె.తనష్ కుమార్ రెడ్డి షోడాన్ 1 వ డిగ్రీ బ్లాక్ బెల్ట్ సాధించడం గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజ పరిస్థితులలో విద్యార్థులు తప్పనిసరిగా కరాటే విద్యను నేర్చుకోవాలని సూచించారు.కరాటే ద్వారా మహిళలకు అత్యవసర పరిస్థితులలో ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. కరాటేతో ఏకాగ్రత,క్రమశిక్షణ అలవడుతుందని,తద్వారా విద్యార్థులు విద్యలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వివరించారు.మదనపల్లె యూత్ కరాటే క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏ.ఆర్.సురేష్,కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు పట్టణ ప్రముఖులు,కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## వారోత్సవాలులో భాగంగా కవి సమ్మేళనం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు పట్టణంలోని గ్రంథాలయం శాఖ నందు స్థానిక గ్రంథాలయ అధికారి మందల శ్రీనివాసరావు వారి ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా ఆదివారం కవి సమ్మేళనాలు సెమినార్లు రచయితల సందేశాలు గురించి ప్రముఖ కవి ఉపాధ్యాయుడు బి రాజగోపాల్ , ప్రముఖ గాయకుడు చంద్రయ్యలు కార్యక్రమంలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యా యుడు సుబ్రహ్మణ్యం శర్మ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు ఆదివారం హైస్కూల్ కు శెలవు ఉన్న గ్రంథాలయంలో జరిగిన కవి సమ్మేళనంకు నిబద్ధతతో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు ,సామాజిక కార్యకర్త మందపాటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య సేవా రత్న పురస్కార్ దరఖాస్తు ఆహ్వానం

### రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం

రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం డిసెంబర్ 12వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పార్లమెంట్ స్థాయిలో జరుగుతుంది. మన్నూరు జడ్పీ హైస్కూల్ జరిగిన పార్లమెంట్ స్థాయిలోని వివిధ మండలాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం గురించి చర్చించడం జరిగింది. కార్యాచరణ రూపొందించడం జరిగింది రాజంపేట పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు మాట్లాడుతూ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం రాజంపేటలో ఘనంగా జరుగుతుంది ప్రతి ఒక్క విభిన్న ప్రతిభావంతులు పాల్గొని విజయవంతం చేయాలని, ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా అన్నమయ్య సేవారత్న పురస్కార్ ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, రాష్ట్రంలో సమాజసేవలో పాల్గొన్న విభిన్న ప్రతిభావంతులు అవార్డులు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డులు కేవలం విభిన్న ప్రతిభావంతులైన వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎవరైతే సమాజసేవలో విభిన్న ప్రతిభావంతులు పాల్గొని ఉంటారు వారు అప్లై చేసుకోవాలని కోరారు. సమావేశంలో పుల్లంపేట అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి, రాజంపేట ఉపాధ్యక్షుడు ఖాదర్‌బాషా, రాష్ట్ర నాయ కులు గుణశేఖర్ సెక్రటరీ వెంకటప్రసాద్, తిరుపాల్, భవిత ఉపాధ్యాయిని నాగమణి జాతీయ క్రీడాకారుడు శివకోటి పాల్గొన్నారు. అవార్డుకు దరఖాస్తు చేసుకోవాల్సిన వాట్సాప్ నెంబర్:8247857277, 8142496565, 9581030804

## ఆకట్టుకున్న కవి సమ్మేళనం



మదనపల్లె, మేజర్‌న్యూస్:57వ గ్రంథాలయ వరోత్సవాలను పురస్కరిం చుకొని ఆదివారం కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు.గ్రంథాలయ అధికారి ఆర్.వసంత కుమారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ముందుగా విశ్రాంత బీటీ కళాశాల కరస్పాండెంట్ వై.ఎస్.మునిరత్నం మాట్లాడుతూ కవులు చుక్కాని లాంటి వారని వాళ్ళ ద్వారా మనం నేర్చుకోవలసినవి చాలా ఉన్నాయన్నారు. తదుపరి మునిగోపల కృష్ణ మాట్లాడుతూ కవితలు వినడం చాలా ఇష్టం కాబట్టి నేను ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ రోజుకు పుస్తకంలో 10పేజీలు చదివితే జీవితం మారిపోతుందన్నారు. టి.ఎస్.ఏ కృష్ణమూర్తి సులోపక్యనం కథ చదివి వినిపించారు.కవులు హసీనా బేగం, వి.వి.ప్రసాద్, వి.వి.నాగరాజ, ప్రసాద్ శర్మ, యుగంధర అచారి, కుమారస్వామి, వాసుదేవ రావు, ప్రొఫెసర్ బి.శ్రీనివాసులు, హేమలత, నాగభూషణం, జి.రామ్మోహన్ నాయుడు, గాయత్రి దేవి, వాసా కృష్ణమూర్తి, రాఘవేంద్ర రావు, మునిరత్నం కవితలు చదివి వినిపించారు. జ్ఞానోదయ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జ్ఞానోదయ పాఠశాల పిల్లలు,ఉపాధ్యాయులు, పాఠకులు గ్రంథాలయ సిబ్బంది శిరీష,జయమ్మ పాల్గొన్నారు

## పేదలందరికీ ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర సమితిల పిలుపు మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల వద్ద గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం పట్టణ ప్రాంతాల్లో నివసి స్తున్న పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తూ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని, ఇంటి నిర్మించుకోవడానికి ఇసుక ఇటికి సిమెంటు స్టీలు ఉచితంగా ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ నేడు బి.కొత్తకోట మండలం,గుడిపల్లి పంచాయతీ, మొరంవపల్లి నందు ఆదివారం ఇళ్ల స్థలాలు లేనటువంటి వారి సమస్యలు తెలుసుకుంటూ ఇంటికి సంబంధించిన దరఖాస్తులను పూరించారు. ఈ సందర్భంగా బీకేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదలకు రాష్ట్రంలో 32 లక్షలు ఇంటి స్థలాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పి పంతులు గూళ్లు లాంటి,అగ్గిపెట్టి లాంటి ఇండ్లు నిర్మించుకోవడానికి సెంటు ఒకటిన్నర సెంటు స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఇంటి నిర్మాణానికి ఎటుచాలని 1,80,000 ఇచ్చి పేదల నిలువునా ముంచారన్నారు. కార్యక్రమంలో ఏపి వ్యవసాయ కార్మి క సంఘం బి.కొత్తకోట మండల కార్యదర్శి నారాయణ స్వామి,అధ్యక్షుల శంకరప్ప, సిపిఐ నాయకులు తంబయ్య శెట్టి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మయ్య, రమణమ్మ, వెంకటమ్మ, లీలావతి, గంగాదేవి పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తి నాయుడు మృతి టిడిపికి తీరని లోటు ఎమ్మెల్యే




మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రామ్మూర్తి నాయుడు మృతి దురదృష్టకరమని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి నాయకులతో కలిసి రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యేగా ప్రజలకు విశేషమైన సేవలు అందించారని, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిర్విరామ సేవలు అందించారని కొనియాడారు. ఆయన అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షంషీర్,నవీన్ చౌదరి,నాగూర్ వలి,సర్పంచ్ ప్రభాకర్, జి.వి.నాయుడు పాల్గొన్నారు.

## హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష




మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదాన సేవలు,ఆకలితో ఉన్న వారి కోసం మదనపల్లి,గుర్రంకొండ ప్రాంతాల్లో ఫుడ్ బ్యాంక్ సేవలు,అమ్మాయిల కోసం సానిటరీ ప్యాడ్ బ్యాంక్ సేవలు,క్యాన్సర్ భాదితులకు హెయిర్ డోనేషన్,ఆఖరి చూపు కోసం ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ బాక్స్ వంటి సేవా కార్యక్రమాలతో పలువురికి ఆదర్శంగా సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ గత 10ఏళ్ల కాలం నుండి హిందు,ముస్లిం,క్రిస్టియన్ సోదరుల మత సామరస్యంతో పవిత్ర అయ్యప్ప స్వామి మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఆదివారం జ్ఞానోదయా హైస్కూల్ నందు అయ్యప్పస్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం మొదలు అయ్యప్ప స్వామి చిత్ర పటానికి పూజ నిర్వహించి, హారతి ఇచ్చి కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులకు హెల్పింగ్ మైండ్స్ బృందం అన్నదాన వితరణ చేశారు. హెల్పింగ్ మైండ్స్ సేవలు మరువలేనివని సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్న హెల్పింగ్ మైండ్స్ బృందాన్ని అయ్యప్పస్వామి భక్తులు కొనియాడారు.హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి ఏటా సోదరభావంతో, మత సామరస్యాన్ని పెంపొందిస్తూ అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, ఆబిద్, మొఖద్దర్, ముఫీ, హనీఫ్, సమీర్, పవన్, సాయి దీపక్, రాహుల్, బావజాన్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి



సిద్ధవటం మేజర్‌న్యూస్ మండలంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరుగు తుందని రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు ఆదివారం పోలీస్ బెటాలియన్ వద్ద ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యం లో మండల పరిధిలో సభ్యత్వ నమోదుకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ రావడం సంతోషకరమని ఆయన అన్నారు కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు

# జగన్ రాజునా... మజాకా...



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ తనకు అప్పగించిన ఏ పని నైనా దిగ్విజయంగా పూర్తి చేసేవాడు సమర్థుడు. మరి అప్పగించిన పనితో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను కూడా స్వీకరించి, భవిష్యత్తు కోసం బాటలు వేసే వారినే నాయకుడు అంటారు. మరి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కూడా అదే కోవకు చెందిన నాయకుడు అవుతారు. ఎప్పుడు వచ్చాము అన్నది కాదు అన్నయ్య బుల్లెట్ దిగిందా లేదా అనేది ముఖ్యం అనే డైలాగ్ లాగా రాజకీయంలోకి ఎప్పుడు వచ్చాం అన్నది కాదు తమకు ఇచ్చిన బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చామా లేదా, అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకున్నామా లేదా అనేదే ముఖ్యమనే డైలాగ్ తో చమర్తి రాజకీయంగా ముందుకు వెళుతున్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటులో కూటమి అభ్యర్థులు మదనపల్లి, పీలేరు, రాయచోటి, రైల్వే కోడూరులో విజయం సాధించారు. ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గంలో ఆఖరి వారంలో వైకాపా వైపు ఉన్న విజయాన్ని చమర్తి టిడిపి వైపు మార్చిన తీరు అందరికీ తెలిసిన విషయమే. అయితే రాజకీయాల్లో ప్రస్తుత పరిస్థితి చూస్తే అందరూ ఎంతో కొంత వెనకేసుకున్నవారే. అయితే చమర్తి మాత్రం తన సొంత డబ్బును పార్టీ కోసం ఖర్చు పెట్టడమే కాకుండా, రాజంపేట అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నించడం, అధిష్టానం లెక్కల్లో భాగంగా సీటు కోల్పోవడం, తర్వాత అనేక పరిణామాలు ఎదురవతున్న నమ్మింది టిడిపిని, నడుస్తుంది చంద్రబాబు వెంట, వింటుంది లోకేష్ మాట, అండగా ఉండాల్సింది కార్యకర్తల కి అనే సిద్ధాంతంతో ఎవరు ఎన్ని అనుకున్నా, ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్న వెనుతిరగకుండా కల్తీ లేని రాజకీయాన్ని చేస్తూ తనను నమ్మిన నాయకులకు కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. అలాగే రాజంపేట పార్లమెంట్ పరిధిలో ప్రతి నియోజకవర్గాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఎప్పటి కప్పుడు సమస్యలను సద్దుమణిగేలా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.హుందా రాజకీయాలతో పాటు దూకుడు రాజకీయాలు కూడా బాగా తెలిసినా వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని టిడిపికి నమ్మిన బంటుగా చమర్తి పనిచేస్తున్నారు. అందుకే ఆయనను రాజకీయ నాయకుడిగా కంటే రాజు సార్ గానే చాలామంది అభిమానిస్తున్నారని స్పష్టమవుతుంది.

### నేడు రెండు.. రేపు ఒకటి

రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదులో రాజంపేట పార్లమెంటు నేడు రెండవ స్థానంలో ఉన్న అతి త్వరలో మొదటి స్థానానికి వచ్చి, పూర్తయ్య సమయానికి మొదటి స్థానంతోనే ముగింపు పలకబోతున్నామని, అధిష్టానం రాజం పేట పార్లమెంటుపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చమర్తి జగన్మోహన్ రాజు తెలియ జేశారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో టిడిపి పుట్టినప్పటి నుండి ఉన్న కరడు కట్టిన టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, అలాగే పార్టీ కోసం నిత్యం కష్టపడే సైనికులు ఉన్నారని, వీరితో పాటు సామాన్యులను కూడా టిడిపిలో సభ్యత్వం తీసుకునేలా వారికి సభ్యత్వం యొక్క విలువను వివరించి రాజంపేట పార్లమెంట్ లోనే రాకుండా, పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలోనూ మొదటి స్థానాన్ని నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలియ జేశారు. ఇప్పటికే చాలామంది సభ్యత్వ నమోదు చేసుకున్నారు అని, ఇంకా టిడిపి సభ్యత్వం కోసం సామాన్యులు కూడా ఎదురు చూస్తున్నారని, ఇప్పటికే చాలామంది కార్యకర్తలు గ్రామ గ్రామాన పర్యటిస్తూ సభ్యత్వ నమోదు చేస్తున్నారని, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని, ఎటువంటి సమస్యనైనా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తెలియ జేశారు. సభ్యత్వ నమోదుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# నారా రామ్మూర్తి నాయుడు కి నివాళులర్పించిన సుగవాసి




రాజంపేట, మేజర్న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహోదరులు స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి రాజంపేట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం నివాళులర్పించారు. రాజంపేట లోని తన కార్యాలయంలో ఆదివారం సుగవాసి మాట్లాడుతూ.. రామ్మూర్తి తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, అన్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ రామ్మూర్తి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి. రమణ లక్ష్మీనారాయణ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

## అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేశారు

## మీడియా సమావేశంలో అన్నమయ్య జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజుల భాస్కర్



రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్: బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపటగానే సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేశారని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజుల భాస్కర్ అన్నారు. ఆదివారం అయన రాయచోటి పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ప్రజలను మభ్యపెట్టి ఎన్నో రకాల హామీలను ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే హామీలను మరిచారన్నారు. ముఖ్యంగా 16 వేలకు పైగా ఉద్యోగాలతో మెగా డీఎస్సీ అని చెప్పి పరీక్షలు జరపకుండా వాయిదాలు వేసుకుంటూ కాలయాపన చేస్తూ నిరుద్యోగు లను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారంలో వున్న టిడిపి కూటమి,ప్రతిపక్ష వైకాపా పార్టీలు రెండు దొందూ దొందేనే అన్నారు.వైసీపీ ప్రభుత్వం అప్పులు చేసి కుప్పలు పెడితే టిడిపి కూటమి ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. అంతేగాక ఇటీవల అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిరుద్యోగ భృతి ఊసే లేక పోవడం బాధాకరమన్నారు. తల్లికి వందనం హామీకి రూ.12,600 కోట్లు కావాల్సి వుండగా బడ్జెట్లో కేవలం రూ.5,387 కోట్లు మాత్రమే కేటాయించడం చూస్తుంటే ఆ పథకం అమలు ప్రశ్నార్థకమేనన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలంటే రూ.10,717 కోట్లు అవసరం ఉండగా రూ.4,500 కోట్లు మాత్రమే కేటాయించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశ పెడతామని గొప్పలు చెప్పి నేటికీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి బడ్జెట్ లో కేటాయింపులు చేపట్టకపోవడం బాధాకర మన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్ల చొప్పున ఉచిత గ్యాస్ అందిస్తామని చెప్పి ఆర్భాటంగా దీపావళి పండుగ రోజున ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించిన ప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదా రుల ఖాతాల్లో నగదు జమకాక పోవడంతో పలువురు సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బీసీ, యస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకానికి బడ్జెట్లో కేటాయింపులు చేయలేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తానని చెప్పి ఇంత వరకు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడమేనన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సమిష్టి కృషితో ముందుకు వెళ్తున్న జిల్లా పరిషత్ పాఠశాల

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లా స్థాయిలో ముఖ్యమైన పాఠశాలగా గుర్తింపు పొందింది అనడంలో సందేహం లేదు ఇటీవల అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధిస్తుంది స్కూలు ప్రారంభం నుండి కూడా విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి మధ్యాహ్నం భోజనం వడ్డించేటప్పుడు ఒక్కొక్క డిపార్ట్మెంట్ వారు ఒక్కొక్క రోజు అక్కడ ఉండి పిల్లలకు ఆహారము సరిగా అందుతుందా లేదా అని దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు ఇటీవల వంటశాల పరిస్థితి అపరిశుభ్రంగా ఉండటంతో పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సిబ్బంది కృషి వల్ల వంటశాలకు తాత్కాలిక మరమ్మతులు చేయడం జరిగింది అంతటితో ఆగక ఉపాధ్యాయులే సిబ్బంది అవతారం ఎత్తి అక్కడ పనులు చేస్తూ విద్యార్థులకు ఇబ్బంది కలిగించని విధంగా నడుచుకుంటున్నారు వారి ముందు చూపు ప్రణాళిక చూస్తుంటే తిరిగి పాత రోజులు గుర్తుకు వస్తున్నాయి అక్కడ విద్యార్థులుగా విద్యను అభ్యసించిన కొంతమంది ఉపాధ్యాయులు అక్కడ ఉండడం కూడా నిజంగా ఆ పాఠశాలకు ఒక ఆస్తి లాగా ఉంది అలాగే సాయంత్రం సమయాన కచ్చితంగా ప్రతి విద్యార్థిని స్టడీ అవర్లో కూర్చోబెట్టి వారిని దగ్గరుండి చదివిస్తూ కార్పొరేట్ కాలేజీ స్థాయిలో అక్కడ జరుగుతుంది ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులుగా



ఏబీఎన్ ప్రసాద్ అక్కడ పనిచేస్తున్నారు ఆయన మృదుస్వభావి అందరి సమన్వయముతో పాఠశాలను మంచి ఫలితాల దిశగా తీసుకువెళ్లాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తు న్నారు విద్యా కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు కూడా యువకుడు కావడంతో నిజాయితీగా విద్యార్థులకు రావలసిన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చడంలో ముందుచూపుతో వ్యవహరిస్తున్నాడని విశ్వసినీయ సమాచారము ఏది ఏమైనప్పటికీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవిష్యత్తు ప్రస్తుతం ఉపాధ్యాయుల ప్రణాళికను చూస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు

# అరాచకానికి పరాకాష్ట

(మొదటి పేజీ తరువాయి)

కోసం ఏర్పాటు చేసిన గోడను కూలదొయ్యడం చాలా బాధాకరమని, ఇదే విషయాన్ని పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని, కచ్చితంగా దోషులకు శిక్ష పడాలని, హిందువుల మనోభావాలను గౌరవించి స్మశాన వాటిక ప్రహరీ గోడను తిరిగి నిర్మించేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

### ప్రహరీని ధ్వంసం చేయాల్సిన అవసరం ఎవరికో?

పుల్లంపేట హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడను వంశం చేయాల్సిన అవసరం ఎవరికి వచ్చిందా అని ప్రజలు చర్చించు కుంటున్నారు. మరి స్మశానాలను కూడా దోచుకుతుందే రాబందులు ఎవరా అని ప్రజలు ఆలోచిస్తున్నారు. ప్రజలతోపాటు అధికారులు కూడా ఇంత దిగజారిపోయిన వ్యక్తులు ఎవరని ఆరాధిస్తున్నారు. మరి ఈ ప్రహరీ గోడతో ఎవరికి ఇబ్బంది వచ్చిందో తెలియదు కానీ మరి వారు మరణిస్తే మాత్రం స్మశానంలో కాకుండా వారి ఇళ్లల్లోనే పూడ్చుకుంటారేమోనని, అందుకే ప్రజల స్మశాన్ని వాటిక పైన కూడా కన్ను వేశారని పలువురు చర్చించుకుంటున్నారు. మరి దీని వెనుక ఉన్న మర్మం ఏమిటో ఒకసారి చూస్తే ప్రహరీ గోడ నిర్మించిన స్థలంలో తోపు పోరంబోకు ఉంది. గతంలో ఈ తోపును ఎవరో మహా మహ కోటీశ్వరులకు పట్టాల కింద ఇచ్చారని చెప్పుకుంటూ, రికార్డులను తిమ్మిని బమ్మిని చేసి తమకు అనుకూలంగా మార్చుకొని శవాలకు కేటాయించిన స్థలాన్ని కూడా తమకు కావాలని కొందరు పోరాడుతున్నారని సమాచారం. అయితే తోపు పోరంబోకును ఇతర అవసరాలకు కేటాయించాలంటే దానికి చాలా తతంగం ఉంది. మరి ఈ తతంగం అంతా జరిగి ప్రభుత్వం నిబంధనల మేర వారికి భూమి కేటాయించిందా లేక నాయకులను అధికారులను అడ్డం పెట్టుకొని దోచుకోవాలని చూస్తున్నారో అతి త్వరలో తేలనుంది. దీనికి తోడు ప్రహరీ గోడ నిర్మించేటప్పుడు కూడా ఎవ్వరు అభ్యంతరం చెప్పలేదు, నిర్మించిన తర్వాత కూడా ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదు, ప్రభుత్వం ఒక పనికి నిధులు కేటాయించి ఆ నిధులు కూడా విడుదల చేసిన తర్వాత ఇలా ప్రహరీ గోడను ధ్వంసం చేయడం చూస్తుంటే ఇది కచ్చితంగా స్థానికంగా ఉన్న వ్యక్తుల వల్లే సాధ్యమని పలుగురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మరి ఇన్ని రోజులు నిర్మించేటప్పుడు నిశ్శబ్దంగా ఉండి నేడు ప్రభుత్వం మారాక సొంతం చేశారంటే ఇది రాజకీయ కోణంలో చూడాల్సిన విషయమేనని పలువురు చర్చించుకుంటున్నారు.

### హిందువులంటే చిన్నచూపా?

హిందూ స్మశాన వాటికకు రక్షణగా నిర్మించిన ప్రహరీ గోడను ధ్వంసం చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అధికారులు వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు డిమాండ్ చేశారు. ఆదివారం ధ్వంసమైన ప్రహరీ గోడను వీహెచ్పీ, బజరంగ్దళ్ నాయకులు పరిశీలించారు. ఇంత దారుణమైన ఘటనను ఎక్కడ చూడలేదని, ఏదైనా సమస్య ఉంటే చట్టం ద్వారా తెలుసుకోవాలి, లేదా అధికారుల ద్వారా న్యాయం చేసుకోవాలి కానీ ఇలా రాత్రికి రాత్రి నిర్మాణాలను కూల్చివేస్తున్నారు అంటే మరి ఆగంతుకుల వెనక ఎవరున్నారో తేల్చాలని, అతి త్వరలోనే హిందూ స్మశాన వాటిక ప్రహరీ గోడను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఖచ్చితంగా తామే కూల్చిన స్థలంలో కంచవేసి స్మశానాన్ని కాపాడుకుంటామని వారు తెలియజేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే బ్యాంకు ఖాతాకు ఎన్ పిసిఐ లింకు తప్పనిసరి

### ప్రొద్దుటూరు సౌత్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ పోస్ట్ సుశీల్ కుమార్



వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరూ తమ బ్యాంక్ ఖాతాకు ఎన్ పిసిఐ లింకు తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రొద్దుటూరు సౌత్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ పోస్ట్ సుశీల్ కుమార్ అన్నారు, ఆదివారం వల్లూరు పోస్ట్ ఆఫీస్ నందు విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎన్ పిసిఐ లింకు చేయించుకునే వారి యొక్క లబ్ధిదారులు ఇప్పటికే ఆయా గ్రామాలలో ఉన్న సచివాలయం వద్ద ఉన్నాయని వారిని సంప్రదించితే వారి యొక్క వివరాల తప్పనిసరిగా తెలియజేస్తారని పేర్కొన్నారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నగదును తమ అకౌంట్లో పొందడానికి ఆధార్ సీడింగ్ తప్పనిసరి అన్నారు, ఎప్పుడైతే ఆధార్ సీడింగ్ లేని అకౌంట్లకు ఎన్పీసీఐ లేని వారు తమ సచివాలయ పరిధిలో ఉన్న తమ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లను సంప్రదిస్తే అప్పటికప్పుడే ఆ లింక్ ను పూర్తి చేస్తారని తెలిపారు, దాదాపుగా 65 లక్షల మంది ఎన్పీసీఐ మ్యాపరులో ఆధార్ సీడింగ్ లేకపోవడంతో వారికి సంక్షేమ ఫలాలు అందడంలో కొంత పొరపాట్లు జరుగుతున్నాయి కాబట్టి తమ సచివాలయ సిబ్బందితో కలిసి తమ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు అందుబాటులో ఉంటారని వారిని సంప్రదిస్తే ఇవి పూర్తి చేస్తారని తెలిపారు, ఇప్పటికే తమ పోస్ట్ ఆఫీస్ నందు అధికారులు స్థానిక సచి వాలయంలో ఉన్న అధికారులతో సంప్రదించారని వారు కూడా తమ సహకారాన్ని అందజేస్తున్నారని అన్నారు, ఈ అవకాశాన్ని గ్రామాలలో ఉన్న లబ్ధిదారులు బ్యాంక్ లకు ఎన్పీసీఐ ఆధార్ సీడింగ్ చేయించు కోవాలని తెలియజేశారు, అలాగే వల్లూరులో కూడా క్యాంపులను ఏర్పాటు చేసి సచివాలయ సిబ్బంది సహకారంతో వీటిని పూర్తి చేస్తామన్నారు.

## వైసిపి సోషియల్ ఆక్టివిస్ట్,శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

### బద్వేల్ ఎమ్మెల్యే డా.దాసరి సుధ



బద్వేల్, మేజర్‌న్యూస్ బద్వేల్ మున్సిపాలిటీలోని గాంధీ నగర్ లో నివాసం ఉండే వై.యస్.ఆర్.సి.పి నాయకుడు వై.యస్.ఆర్. సి. పి సోషియల్ ఆక్టివిస్ట్ బత్తలపల్లి శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని బద్వేల్ ఎమ్మెల్యే సుధా తెలిపారు. ఆదివారం శ్రీనివాసులు రెడ్డి కుటుంబాన్ని పోలీసులు అక్రమంగా వేధిస్తున్నారని తెలుసుకొని వారి సగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీనివాసులు రెడ్డి ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్ళాడని, కానీ పోలీసులు అర్ధరాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడి ఆడవారిని భయభ్రాంతులకు గురిచేయడం పోలీసులకు మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. మీరు ఏ అధికారులకు భయపడాల్సిన అవసరం లేదని మీకు ఏ సమస్య వచ్చినా నేను వైసీపీ కార్యకర్తలు మీకు అండగా ఉంటామని తెలిపారు, మిమ్మల్ని పోలీస్ అధికారులు వేధింపులుకి గురి చేస్తున్న విషయం వై.యస్. ఆర్.సి.పి అధినేత జగన్ మోహన్ రెడ్డి గారి దృష్టికి మీ సమస్య ను తీసుకెళ్లడం జరిగింది అని తెలిపారు.వెంటనే సంబంధిత న్యాయవాదులతో మాట్లాడి కోర్టు లో ప్రైవేటు కేసు వేసి న్యాయ పరంగా పోరాడుతాము అని హామీ ఇచ్చారనీ ఆమె తెలిపారు. మీ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని , ధైర్యం గా ఉండాలని మీకు ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తేవాలని వారికి మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, ,పుత్తా శ్రీరాములు,కేశవ రెడ్డి,మౌలాలి,కౌన్సిలర్ ఓబుల్ రెడ్డి, సుబ్బరాజు,జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమరీగంగి రెడ్డి,నాగ సుబ్బారెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు శాఖ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నాలుగవ రోజున విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ అధికారిని డి వెంకటేశ్వరమ్మ తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా చదువుకునే వారికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు, గ్రంథాలయ గొప్పతనం గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని గ్రంథాలయంలో ఆదివారం 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండలంలోని శ్రీ విద్య స్కూల్ విద్యార్థులు 38 మంది పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ పుస్తక పఠనం మనిషి జీవనశైలికి, మేదస్సు అభివృద్ధికి కొలమానమని గ్రంథాలయాలు భవిష్యత్ దిక్సూచీలని గ్రంథాలయాల వల్ల సమాజంలో నైతిక విలువలు పెరుగుతాయనీ అందుచేత విద్యార్థులందరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని స్వాతంత్ర సమరయోధులు కవులు కళాకారుల గురించి పుస్తక పఠనం చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శ్రీవిద్య స్కూల్ ఉపాధ్యాయులు, వేణుగోపాల్, గంగిరెడ్డి, గోపాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 19 నుంచి ఆధార్ మొబైల్ కేంద్రాలు : ఎంపీడీవో జ్యోతి

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం నగర పంచాయతీలోని 3 వ 4 వ వార్డు సచివాలయాలలో ఈనెల 19 నుంచి22 వ తేదీ వరకు ఆధార్ మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు. అలాగే 26 తేదీ నుంచి29 తేదీ వరకు కోగటం, చిన్న చెప్పలి గ్రామాలలో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కేంద్రాలలో 0–5 సంవత్సర పిల్లలకు ఆధార్ చేయటంతో అప్డేట్ చేయడముతో పాటు ఆధార్ కార్డులో చిరునామా, ఫోటో మార్పు, ఆధార్ కు ఫోన్ నెంబర్ లింకు, వేలిముద్రలు అప్డేట్, చేయుట తదితర సేవలు అందిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు, విద్యార్థులతో పాటు అన్ని వయసుల వారు ఈ ఆధార్ మొబైల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## రాయలసీమలో ఉన్న ఏ సంస్థను తరలించవద్దు

### ఆర్‌సిపి, సికేదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : ఒకనాడు రతనాలను.రాశులుగా పోసిన రాయలసీమ, నేడు కరువు కాటకాలతో ఆకలితో చచ్చి పోతున్నా ఈ ప్రాంతంలో, గత వైభవాన్ని తీసుకురావాల్సింది పోయి, అక్క దక్కడ ఉన్న ప్రభుత్వ సంస్థలను అమరావతికి తరలించటం తగదని, రా యలసీమ కమ్యూనిస్టు పార్టీ చింతకొమ్మదిన్నె మండల కార్యదర్శి మడగలం ప్రసాద్ కోరారు. ఆదివారం నాడు కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డిని, కడప బిల్డప్ దగ్గరలోని తన కార్యాలయం నందు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయలసీమ దేశంలోనే అత్యంత వెనుకబడ్డ ప్రాంతమని, ఈ ప్రాంతంలో పెట్టుబ డులను పెట్టటానికి పరిశ్రమలో నెలకొల్పటానికి బయటివారు ఎవరు రార ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కర్నూల్ లోని, రాష్ట్ర మానవ హక్కుల కార్యాలయం, సిపిఐ కోర్టు, లోకా యుక్త, విద్యుత్ నియంత్రణ మండలి, కడపలో, ఆంధ్ర గ్రామీణ ప్రగతి బ్యాంకు, ఎం ఎస్ ఎం ఈ తదితర కొన్ని ప్రభుత్వ సంస్థలు, ఈ ప్రాం తంలో ఎప్పటినుంచో ఉండేవని, వీటిని అమరావతికి తరలించే యోచన కనబడుతుందని, వీటిని తరలించకపోతే ఉపాధి లేమితో, రాయలసీమ మరింతగా ఎడారిగా మారుతోందని ఆవేదన చెందారు. అమరావతి అభి వృద్ధి ఉదయించే సూర్యునితో సమానమని, ఎవరు లేదన్నా కాదన్నా సూ ర్యుడు ఏ విధంగా ఉదయిస్తాడో! ఆ ప్రాంతంలో అభివృద్ధి అలానే ఉదయి స్తుందని, పెట్టుబడులు పెట్టటానికి పరిశ్రమలు నెలకొల్పటానికి తండోప తండాలుగా వస్తున్నారని, కరువు సీమలో ఆ పరిస్థితి లేదని, కనుక ఇక్కడ ఉన్న సంస్థలను ఇక్కడే ఉంచాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, సిద్దరామయ్య, ప్రతాప్ రెడ్డి, ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువ ఉత్సవ్‌లో విజేతలు

### బహుమతులు ప్రదానం చేసిన వి.సి. కృష్ణా రెడ్డి



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: జిల్లా పేరును రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయితో నిలబెట్టాలని యోగి వేమన యూనివర్సిటీ వీసి కృష్ణా రెడ్డి హితవు పలికారు వై వి యూ లో జరిగిన జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకొని గెలుపొందిన విజేతలను ఉద్దేశించి అయన అన్నారు భారత ప్రభు త్వం యువజన వ్యవహా రాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యం లో జరిగిన యువ ఉత్సవ్ లో ( ఇండియా ఏ2047 ) అనే అంశం పై పెయింటింగ్ విభాగంలో మొదటి బహుమతిగా దేవదాసు రెండవ బహుమతిగా ముత్యం మూడవ బహుమతిగా పునీత్ కవితవ్యం విభాగంలో మొదటి బహుమతి గా పూజిత రెడ్డి ,రెండవ బహుమతి గా శివ నాగేశ్వరి మూడవ బహుమతి గా అంజలి దేవి,మొబైల్ ఫోటోగ్రఫీ విభాగంలో మొదటి బహుమతిగా మనోజ్ రెండవ బహుమతిగా రసీద్ మూడవ బహుమతిగా సైఫ్ ,డిక్లేమసిన్ విభాగంలో శ్రీ హర్షిత రెండవ బహుమతి గా మొహమ్మద్ కౌసర్ మూడవ బహుమతిగా నారాయణ, సైన్స్ ఎగ్జిబిషన్ మేళా లో మొదటి బహుమతి గా హేమంత్ కుమార్ టీం, రెండవ బహుమతి గా మొహమ్మద్ ఖైఫ్ టీం, మూడవ బహుమతిగా మహేష్ వర్ధన్ టీం నిలిచారు. కల్చరల్ ఫెస్టివల్ లో మొదటి బహుమతి గా ప్రొద్దటూరు కు చెందిన నటరాజ కళా క్షేత్రం మిత్రవీంద బృందం, రెండవ బహుమతి గా ట్రిపుల్ ఐ టి కి చెందిన ఇండియన్ ఆర్ట్ అకేడమీ బృందం, మూడవ బహుమతిగా కర్రసాము కత్తి సాము జయ చంద్ర బృందం గెలుపొందారు. పోటీల విజేతలకు నగదు బహుమతులు మెమెంటోలు, సర్టిఫికెట్ లు ప్రదానం చేసారు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేశారు ఈ ముగింపు కార్యక్రమం లో యువ అధికారి మణికంఠ యన్ యస్ యస్ కోఆర్డినేటర్ వెంట్రామిరెడ్డి, ప్రొఫెసర్ విజయ భారతి , న్యాయ నిర్ణ నేతలు నిర్ణేతతలు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా నుంచి సుమారు 700 మంది యువత నెహ్రూ యువ కేంద్రం, వైవియు యన్.యస్.యస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ఫ్లాప్


## వైకాపా,టిడిపి కూటమి దొందూ దొందే - బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ఊసే లేదు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అధికారంలో వున్న టిడిపి కూటమి,ప్రతిపక్ష వైకాపా పార్టీ దొందూ దొందే అని, సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ఫ్లాప్ అని బడ్జెట్లో నిరుద్యోగ భృతి ఊసే లేదు అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పత్రికాముఖంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వైకాపా అరచేతిలో వైకుంఠం చూపిస్తే ,టిడిపి కూటమి కైలాసం చూపిస్తోందని, కూటమి ప్రభుత్వ సూపర్ 6 హామీలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ఊసే లేదు అని, తల్లికి వందనం హామీకి రూ.12600 కోట్లు కావలసి వుండగా రూ.5 387 కోట్లు మాత్రమే కేటాయింపు. అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 10717 కోట్లు కావలసివుండగా రూ.4500 కోట్లు మాత్రమే కేటాయింపు, ఆడబిడ్డ నిధి క్రింద రూ. 32400 కోట్లు కావలసి వుండగా కేటాయింపులు సున్నా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి కేటాయింపులు లేవు, బీసీ, యస్సీ, ఎస్టీ,మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ పథకానికి రూ. 8160 కోట్లు కావలసి వుండగా కేటాయింపులు లేవు,అప్పుల్లో ఆల్ టైం రికార్డు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 91443 కోట్లు అప్పు చేస్తుందట. పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి, ఆ పార్టీకి చెందిన మిగతా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి పోకపోవడం గర్హనీయం అసెంబ్లీకి పోనప్పుడు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో లింగాల నాయకులు శంకర్ రెడ్డి,పులివెందుల మండల నాయకులు జయచంద్రారెడ్డి, నాగరాజు, తొండూరు మండల నాయకులు వినోద్ రెడ్డి, వేముల నాయకులు వెంకటేష్, మహేంద్ర, సింహాద్రిపురం నాయకులు అమరనాథ్ రెడ్డి, వేంపల్లి నాయకులు రాజు, ఉత్తన్న, మాస్, ఐచెర్రమణ, వినయ్, సాయి, చక్రాయపేట నాయకులు రాజారెడ్డి, గణేష్‌లు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో ఘనంగా కార్తిక మాస వన మహోత్సవం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలో ఆదివారం రాయల సేవా సమితి బలిజ సంఘం ఆధ్వర్యంలో పోరుమామిళ్ల చెరువు కట్టపై వెలసిన శ్రీ భైరవ స్వామి కార్తీక మాస వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, మాజీ అప్కాస్ బోర్డ్ మెంబరు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిలు టెంకాయ కొట్టి ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఎడ్ల బండ్లపై శ్రీకృష్ణదేవరాయలు, పవన్ కళ్యాణ్‌ల ఫ్లెక్సీ లతో టపాసుల, డప్పుల, డీజేల మధ్య భారీగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరే గింపు కార్యక్రమంలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోరు మామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, సీతా వెంకటసుబ్బయ్య, రాళ్లపల్లి నరసింహులు, భైరవ ప్రసాద్, ధని శెట్టి ఓబయ్య, అతికారి రాజా మరియు రాయల సేవా సమితి సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నగదు బదిలీకి ఖాతా అనుసందానికి నవంబర్ 30 వరకు గడువు

## సూపరింటెండెంట్ జి.కిరణ్



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి పొందాలంటే ఆధార్ తో ఖాతాల అనుసంధానం తప్పనిసరి అని మనందరికీ తెలిసిన విషయమే. సుమారు 65 లక్షల మంది లబ్ధిదారులకు ఎన్ పీసీఐ మాపర్లో ఆధార్ సీడింగ్ లేకపోవడం వల్ల వాళ్ళకి సంక్షేమ ఫలితాలు పొందే అవకాశం లేదు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాలు యందు ఆధార్తో కాటాల అనుసంధానం నవంబర్ 30 వరకు పడిగించడం జరిగింది. అలాగే 18 సంవత్సరాల వయస్సు నిండి ఖాతా లేని ప్రతి లబ్ధిదారునికి కొత్త ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అకౌంటు ఆధార అనుసంధానంతో ఓపెన్ చేయగలరు. ప్రొద్దుటూరు లోని ప్రధాన తపాలా కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఏర్పాటు చేయడం జరిగినది. కావున ప్రజలందరూ వినియోగించుకోగలరని ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ జి కిరణ్ పత్రిక ముఖంగా తెలియజేశారు.

# రామ్మూర్తి నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

## దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన మంచూరు సూర్యనారాయణరెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే క్లాస్ వన్ కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల తెలుగు దేశం పార్టీకి చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఒక పెద్ద దిక్కును కోల్పోయామరని పార్టీకి తీర్చ లేని లోటుగా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా రామ్మూర్తినాయుడు 1994 నుండి 1999 వరకు చంద్రగిరి నియోజకవర్గానికి శాసనస భ్యుడుగా ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ విషాద సమ యంలో నారా రోహిత్‌కు, నారా గిరీష్‌కు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపా రు. దేవుడు మనోధైర్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అన్ని కానీ చంద్రగిరి నియోజకవర్గంలో పార్టీ వ్యవహారాలు నిర్వహిస్తూ అన్నకు చేదోడు వాదోడుగా నిలిచి తెలుగు దేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తన నియోజకవర్గ ప్రజలకు సమస్యలు వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించేవాడని ఆయన రామ్మూర్తి నాయుడు మృతి పట్ల చంద్రబాబు నాయుడుకి మంత్రి లోకేష్‌కి మనోధర్యం ఇవ్వాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. .

# లింగాల గ్రంథాలయంలో విద్యార్థుల పాటలు



లింగాల, మేజర్‌న్యూస్ : స్థానిక లింగాల ఆదివారం గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహులైనటువంటి గాడి చర్ల హరిషోత్తమరావు అయ్యంగి వెంకటరమణ అలాగే ఈరోజు లాలా లజపతి రావు వర్ధంతి సందర్భంగా ప్రముఖుల చిత్రపటాలకు పూల మాలవేసి పుష్పాంజలి కట్టించారు. ఈ గ్రంథాలయముకు ఆదివారం కావడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున గ్రంథాలయానికి వచ్చారన్నారు. గ్రంథాలయ అధికారి జయమ్మ విద్యార్థులకు లైబ్రరీ ఆవశ్యకత ఆధ్యాత్మిక గురించి వివరించామన్నారు. అలాగే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శాఖా గ్రంథాలయం లింగాలలో బీసీ హాస్టల్ పిల్లలకు బుక్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలసపాడు బ్రిడ్జి !!

(మొదటి పేజీ తరువాయి)



ప్రయాణిస్తూ భయాందోళనకు గురవుతున్నారని పలువురు ప్రజలు వాపోతున్నారు. ఈ బ్రిడ్జికి అతి సమీపంలో ఐటీఐ కళా శాల, గీతాంజలి స్కూల్, విద్యార్థులు ఉద్యోగులుప్రతి నిత్యం తిరుగుతుంటారు, బ్రిడ్జి అనుకోని ఇరువైపులా పెట్రోల్ పంపులతో పాటు తెల్లపాడు రోడ్డు సెంటర్ నందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, కల్యాణమండపం ఉన్నాయి అందువల్ల ప్రజలు ప్రతి నిత్యం సంచారిస్తుంటారు కాబట్టి సంబంధిత పంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు సదరు బ్రిడ్జిపై మరమ్మతులు చేపట్టి బ్రిడ్జికి ఇరువైపులా కంచ గాని, ప్రొటెక్షన్ వాలు గానీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీల కంచె పూర్తిగా దెబ్బ తినడంతో పలుదపాలు స్కూటర్లు,ట్రాక్టర్లు, పశువులు జంతువులు బ్రిడ్జి పైనుండి నీళ్లలో పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి, ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బ్రిడ్జికి ఇరువైపులా లైటింగ్ ఏర్పాటు చేయాలని ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరక ముందే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి ప్రయాణికుల ప్రజల పశువుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# కష్టపడే వారికి టిడిపిలో గుర్తింపు



కడప సిటి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, టిడిపి నాయకులు పందిటి డేవిడ్ అన్నారు.ఆదివారం ఆయన కడపలో మీడియాతో మాట్లా డుతూ ఏపి టిడిపి ప్రభుత్వ అసెంబ్లీ విప్ గా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డికి ఇవ్వడం హర్షనీయమన్నారు విప్ హెూదాలో కడపకు మొదటిసారి రావడం సంతోష్ దగ్గర విషయం అన్నారు కడప చరిత్రను తిరగ రాసిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి తనదైన శైలిలో కడప ప్రజలకు దగ్గరవుతూ ప్రజల ఆదరణ పొందుతూ ముందుకెళుతున్నారన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు ఆమె చేసిన కృషి అమోఘం అన్నారు. ఎన్నికల సమయంలో నగరంలోని పలు ప్రాంతాలలో తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలతో కలిసి ముందుకెళ్లారన్నారు. గెలిచినప్పటి నుండి ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు ఆమె కృషి చేస్తుందన్నారు. ఆమె కష్టాన్ని గుర్తించి ప్రభుత్వ విప్ ఇవ్వడం పట్ల మరింత సేవ చేయడానికి అవకాశమని చెప్పారు.

## పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్



పీలేరు మేజర్ న్యూస్వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ సోమిశెట్టి లీలా సురేష్ సంబరాలు (డిస్టిక్ కాన్ఫరెన్స్)ను ఈరోజు ఆర్యవైశ్య కళ్యాణ మండపం పీలేరు నందు అట్టహాసంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్.ఎస్ నాగభూషణ, అబ్జర్వర్‌గా శ్రీనివాస రావు, సోమిశెట్టి సురేష్ బాబు గవర్నర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సురేష్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్య కళ్యాణమండపంనకు 100 కుర్చీలను ఇవ్వడం జరిగినది సీడ్ బాల్స్ ను తయారుచేసి చెట్లను పెంచే కార్యక్రమంలో విజయాన్ని సాధించినందుకుగాను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నుండి 16 కుట్టుమిషన్లు గవర్నర్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ డిస్టిక్ నుండి 2024వ సంవత్సరంలో సేవా కార్యక్రమాలకు గాను 36, 87,247-00 రూపాయలు వినియోగించడం జరిగినది అని గవ ర్నర్ తెలియజేశారు. డిస్టిక్ మొత్తంలో వాసవి క్లబ్ గ్రేటర్ పీలేరు, వాసవి కపుల్స్ క్లబ్ 164 సేవా కార్యక్రమాలను చేసి ప్రథమ స్థానంలో నిలిచారు. కార్య క్రమం లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఈసి ఆఫీసర్స్ ముల్లంగి విజయ్ కుమార్ ఇస్స నాగలక్ష్మి వెలవలూరి వెంకటేష్, ఐపీసీ రమ్య రమేష్, తేజ యశస్వి గుప్తా, వైస్ గవర్నర్స్ పామిడి నాగరాజా, క్యాబినెట్ సెక్రటరీ పులిరాజా ఆనంద్ క్యాబినెట్ ట్రెజరర్ ఆమూరి మహీధర్ రీజన్ చైర్ పర్సన్స్ పామిడి జయచంద్ర ఓఆర్ నాగేంద్ర పి బాలాజీ జోన్ చైర్పర్సన్ జూటూరు అరవింద్ బాబు నరేంద్ర సకల రమేష్, రీజన్ సెక్రెటరీ గ్రంధి నరసింహులు డిస్టిక్ ఆఫీసర్స్ సకలహరి భరత్, పూనా ప్రభాకర్, తులసి 24 క్లబ్ ప్రెసిడెం ట్లు, సెక్రటరీ ట్రెజరర్లు

## గాడిద పాల వ్యాపారమన్నారు... అప్పుల పాలు చేశారు

### బతకలేమంటున్న బాధితులు



రైల్వేకోడూరు మేజర్న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలం లోని సమతానగర్ గ్రామానికి చెందిన లింగం దిన్నె శ్రీనివాసులు రెడ్డి, ఆయన భార్య ఆదిలక్ష్మి గాడిద పాలు వ్యాపారముతో ఏదో బ్రతుకు తెరువు చేసుకోవాలనే ఉద్దేశంతో దాదాపు 30గాడిదలను తెచ్చి తమిళనాడు లోని తిరునల్వేలి బాబు అనే వ్యక్తితో గాడిద పాల వ్యాపారం చేయాలని ఉద్దేశంతో వ్యాపారం చేస్తామని అందరి వద్ద ఆర్థికంగా సహాయం పొంది అప్పులతో తమ కుటుంబాన్ని నాశ నం చేశారని శ్రీనివాసులు రెడ్డి ఆదిలక్ష్మి బోరుణ విలేకరుల వద్ద వాపోయారు. వీరికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. దాదాపు 20 లక్షలు పైగా బ్యాంకు రుణం తీసుకున్నామని అయితే బ్యాంక్ అధికారులు నిత్యం వేధిస్తున్నా రని వారు ఆవేదనతో తెలిపారు, 18 నెలలగా ఎన్నోసార్లు తమిళనాడుకు చెంది న బాబు అనే వ్యక్తిని పాలు తీసుకున్న డబ్బులు ఇవ్వాలని ఎన్నోసార్లు వేడుకున్న కనికరం చూపలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చెల్లని చెక్కును ఇచ్చి ఇంత వరకు దానిపై స్థితి గతులు ఏమీ లేవని అన్నారు. 2023 నుండి గాడిదల పాల వ్యాపారం చేసి చివరికి తమిళనాడుకు చెందిన బాబు చేతిలో మోస పోయామని అప్పుల వేధింపులతో బతకలేకపోతున్నామని ఇప్పటికైనా బ్యాంక్ అధికారులు కొంత వ్యవధిని ఇస్తే తప్పకుండా బ్యాంకు రుణాలను చెల్లిస్తామని వారు అన్నారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులందరూ ఆత్మహత్య చేసుకునేం దుకు సిద్ధంగా ఉన్నామని వారు కన్నీటి పర్యవంతమయ్యారు.

## గ్రంథాలయాలు...విజ్ఞాన భాండాగారాలు



కురబలకోట, మేజర్న్యూస్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని కురబల కోట గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నాలుగో రోజైన ఆదివారం కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం.వసంత ముఖ్యఅతిథిగా హాజరై తన అమూల్యమైన కవితలను చదివి వినిపించారు. అదేవిధంగా ఉపన్యాసాలల్లో చలోక్తులు చదువు పద్యాలు,కవితలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలు మానవ వికాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, వీటిని విద్యార్థులు పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథాల అధికారి బి.చంద్రశేఖర్, బి.పద్మావతమ్మ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడప అమీన్ పీర్ దర్గాను సందర్శించిన నిస్సార్ అహ్మద్



మదనపల్లె, మేజర్న్యూస్ : పవిత్రత,ఆధ్యాత్మిక చింతనకు కేంద్రమైన కడప అమీన్ పేర్ పెద్దదర్గాను మదనపల్లె నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి నిసార్ అహ్మద్ శనివారం రాత్రి సందర్శించారు. ఉరుసు ఉత్సవంలో పాల్గొని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంద ర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కడప అమీన్ పీర్ దర్గా సంద ర్శన ఆధ్యాత్మిక చింతనకు ప్రసిద్ధి అన్నారు. ఈ నెల 16 నుంచి 21 వరకు జరుగుతున్న ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సామాన్య ప్రజల తో పాటు రాజకీయ నాయకులు, సినీ తారలు, క్రీడాకారులు దర్గాను సందర్శించడం విశేషమన్నారు. కుల, మత, భాష, ప్రాంతం అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలు దర్గాను సంద ర్శించడాన్ని అదృష్టంగా భావిస్తారన్నారు. అనంతరం మాజీ ఉప ముఖ్య మంత్రి అంజాద్ బాషా, ప్రముఖ గాయకుడు, మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్‌తో కలిసి చాదార్ అందించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## భవన నిర్మాణ మేస్త్రీపై మూకుమ్మడి దాడి



మదనపల్లె టౌన్, మేజర్న్యూస్ : ఓ భవన నిర్మాణ మేస్త్రీపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ సంఘటన ఆదివారం మదనపల్లె మండలంలో జరిగింది. మండలంలోని బసినికొండకు చెందిన మురళీకృష్ణ (42)భవన నిర్మాణ మేస్త్రీ. ఈనేపథ్యంలో గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ కింద మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు చేస్తుండగా అదే ఊరికి చెందిన ఆర్టీసీ శంకర్,ఇతని కుటుంబీకులు చిన్నా,కన్నా,విక్రమ్,లోకేష్,ఆకుల కార్తీక్ లు అడ్డుకున్నారు. పైగా నిర్మాణం చేయకూడదంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈక్రమంలో ఆవేశానికి గురైన ఆర్టీసీ శంకర్,ఇతని కుటుంబీకులు కలసి మురళీకృష్ణపై మూకుమ్మడిగా దాడి చేశారు. అలాగే అసభ్య పదజాలంతో దూషించారు. కాగా మురళీకృష్ణకు అడ్డొచ్చిన అతని భార్య గాయత్రి,కుమార్తె కీర్తిపై కూడా దాడి చేశారు. గాయపడిన బాధితులను జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు చెప్పారు.

## నారా రామ్మూర్తి నాయుడుకు ఘనంగా నివాళి



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ దివంగత చంద్రగిరి ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతికి తంబళ్లపల్లె టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం ఎన్టీఆర్ ఘాట్‌లో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో మహిళా నేత సిద్ధమ్మ, బిసి నాయకుడు పురుషోత్తం, క్లస్టర్ ఇంచార్జ బేరి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, మాజీ జడ్పిటిసి రామచంద్ర, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, రాజంపేట బిసి టిడిపి కార్యదర్శి సోమశేఖర్, ఎర్రసానిపల్లి సుధాకర్, రామచంద్రారెడ్డి, మల్లికార్జున,కన్నెమడుగు సురేంద్ర, సుధాకర్ రెడ్డి, సామి రెడ్డి, సాంబశివారెడ్డి, గట్టుమీద శంకర్ రెడ్డి, కాలా నారాయణ, పీర్ల మాబు, రామ్మోహన్ రెడ్డి, గోపి దిన్ని సుధాకర్, మెకానిక్ భాష, దివ్యాంగుల అధ్యక్షుడు రామాంజులు పాల్గొన్నారు.

## 9 ఎర్రచందనం దుంగలు పట్టివేత



కె.విపల్లి మేజర్న్యూస్ భాకరాపేట రేంజ్ పరిధిలోని యర్రావారి పాలెం మండలం నల్లసముద్రం చెరువు నెరబైలు ప్రాంతాలలో వచ్చిన రహస్య సమాచార మేరకు శనివారం రాత్రి సుమారు పది గంటలకు కాపు కాసి ఉండగా అటుగా వస్తున్న తెల్లవాహనాన్ని గుర్తించి టార్చ్ లైట్ వేసి వాహనాన్ని నిలపడానికి ప్రయత్నించగా అప్రమత్తమైన కారు డ్రైవర్ దారి తప్పించి జోరుగా వెళ్లిపోయాడని ఫారెస్ట్ రేంజ్ అధికారి వెంకటరమణ ఆదివారం సాయంత్రం తెలి పారు. తాను తన సిబ్బంది కారుని వెంబడించగా ఇదే రేంజ్ పరిధిలోని దేవరకొండ సమీపంలో పసుపులేటి వాండ్లపల్లి వద్ద వాహనాన్ని నిలిపి పారిపోయారు. నిశి రాత్రి కావడంతో దుండ గలు కనపడలేదు. వాహనాన్ని కార్యాలయానికి తీసుకొచ్చి తనిఖీ చేయగా అందులో 9 ఎర్ర చందన దుంగలు ఉన్నాయి. వీటి బరువు227 కిలోలు ఉన్నాయని. దాడిలో సిబ్బంది సలావుద్దీన్, ప్రదీప్ చంద్, నిఖిల్, రాజేష్ కుమార్ పాల్గొన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రేంజర్ వెంకటరమణ తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్.జె రూ.లక్ష సాయం

### - ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు చెక్కు అందజేత



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళాన్ని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ద్వారా ప్రకటించి చెక్కును టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లిలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు విరాళాన్ని ప్రకటించిన ఆర్.జె.వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసి వచ్చే రెండు నెలలు లోపల ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఉంటుందని అప్పుడు ఆయన చేతుల మీదు గా విగ్రహావిష్కరణ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఆనంతరం ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ మదనపల్లెలో ఎన్టీఆర్ పూర్తిస్థాయి విగ్రహం లేకపోవుట బాధనిపించిందని గత వైసిపి ప్రభుత్వంలోనే ఎన్టీఆర్ విగ్రహ స్థాపన చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని,దానిని కార్యరూపం దాల్చ డంలో శాసనసభ్యులు కృషి ఉందని మదనపల్లి మున్సిపాలిటీలో వైసిపి ఆదిపత్యంలో ఉన్న శాసనసభ్యులు చొరవ తీసుకుని అందర్నీ ఒప్పించి విగ్రహ ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేయించారని అందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తు న్నామన్నారు. సహకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డికి వైస్ చైర్మన్ జింక చలపతి,వార్డు కౌన్సిలరుకీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్, గంగారపు రాందాస్‌చౌదరి, నాదెళ్ల రమేష్, శివకృష్ణ, ఉదయ్‌కుమార్, వేణుగోపాల్, నిమ్మనపల్లి మండల పార్టీ అధ్యక్షులు రమణ, సర్పంచ్ రమణ, మల్లప్ప, లక్ష్మన్న, చిబాబు, రాజన్న, సుజాత పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది నాగప్రసాద్ ఆకస్మిక మృతి



రాజంపేట, మేజర్న్యూస్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది ఆర్.నాగప్రసాద్ ఆదివారం అకస్మాత్తుగా తుది శ్వాస విడిచారు. సౌమ్యులు, నీతి -నిజాయితీగల న్యాయవాదిగా ఆయన గుర్తింపు పొందారు. సాయి నగర్ లోని వారి స్వగృహం వద్ద ఆయన అభిమానులు పెద్ద ఎత్తున బారులు తీరి ఆయనకు నివాళులు అర్పించారు. కలకడ మండలంలోని నడిమిచెర్ల గ్రామంలో సోమవారం ఆయనకు అంతిమ క్రియలు నిర్వహించనున్నట్లు ఆయన తనయుడు ఆర్.రెడ్డి ప్రవీణ్ తెలిపారు.

# సనాతనంతో పాటు సమాజాన్ని కాపాడాలి





పుల్లంపేట, మేజర్‌న్యూస్ సనాతన ధర్మాన్ని కాపాడడంతో పాటు సమాజాన్ని కూడా కాపాడుకోవాలనీ అందుకే రామ మందిరం కోసం ప్రాణ త్యాగాలు చేసిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని బజరంగ్దళ్ కార్యకర్తలు తెలియజేశారు. ఆదివారం స్థానిక పుల్లంపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి దాదాపు 100 మంది రక్త దాతలు హాజరై తమ రక్తాన్ని అందించి, మరో ప్రాణాన్ని కాపాడేందుకు ముందుకు వచ్చారు. రక్తం ఇచ్చిన ప్రతి ఒక్కరికి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సర్టిఫికెట్ ను అందజేశారు. అలాగే రక్తదాన శిబిరానికి స్థానిక వైద్యాధికారులు సంపూర్ణ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా విహెచ్పి, బజరంగ్దళ్ ప్రతినిధులు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం కోసం చేసిన మహోన్నత వ్యక్తులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ శిబిరాలలో సేకరించే రక్తంతో ఎంతో కొంత ప్రాణం నష్టాన్ని కాపాడవచ్చు అని, సనాతన ధర్మంతో పాటు సమాజంలో జరిగే కొంత ప్రాణ నష్టాన్ని అయినా ఆపగలిగితే రామ మందిరం కోసం త్యాగం చేసిన త్యాగమూర్తుల త్యాగానికి అర్థం ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని వారు తెలియజేశారు. రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలా రక్తదాన కేంద్రాలు ఏర్పాటుచేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం నిజమైన మానవత్వం, సనాతనమని వారు తెలియజేశారు. ఎందుకు అన్ని విధాల సహకరించిన రెడ్ క్రాస్ వారికి, ఆసుపత్రి సిబ్బందికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రక్త దాన శిబిరానికి హాజరైన యువకులను చూస్తే భారతదేశ భవిష్యత్తు గుర్తొస్తుందని, ప్రతి యువకుడు సమాజానికి ఎంతో కొంత సహాయ పడితే సమాజంలో జరిగే అనేక ప్రమాదాలను అరికట్టవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సెక్రటరీ శ్రీనివాసులు నాయుడు, అధ్యక్షులు సుధాకర్‌బాబు, నరసింహ ప్రసాద్, జై సింహ స్వామి, సాధు సుబ్బరాయుడు, పెంచల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, అరుణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**అందుకే రక్తదాన కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం**

**దాతలు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు మరో ప్రాణాధారమే**

**రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**


**విహెచ్‌పి, బజరంగ్ దళ్ కార్యకర్తలు**

# అలరించిన నృత్య ప్రదర్శనలు




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పులివెం దులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా డి.మల్లారెడ్డి, కె.మోహన్ రెడ్డి, శ్రీ లక్ష్మీ ఫైనాన్స్, ఎంఆర్ క్రియేటివ్ శ్రీగంధం ఫాంలాండ్స్ వారి సౌజన్యంతో మాస్టర్ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నా యి. అదివో అల్లదివో శ్రీహరివాసము అంటూ సాగే ఈ పాటతో మొదలై రాధిక రాధిక రాధిక రాధిక ముందుక ఎనకక కిందికా మీదికా, సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ, రబ్బరు గాజులు రబ్బరు గాజులు రబ్బరు గాజులు తెచ్చానే, ఏ నైరే నైరే నాయి నైరే బాబా తదితెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ సూర్య, పరిపాలనా అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరంతర సాధనకు ఉపకరించే వ్రతం చామర్మాస్య వ్రతం




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : నిరంతర సాధనకు ఉపకరించే వ్రతం చాతుర్మాస్య వ్రతంఅని ఈ వ్రతం ధర్మంలో ప్రవర్తించే వ్రతం శ్రద్ధతో నియమంగా దీక్షతో చేసే కర్మానుష్ఠానమే వ్రతంఅని నాలుగు మాసాల సమాహారం చాతుర్మాస్యం అని అన్నారు. చాపాడు వెంకట సుబ్బారెడ్డి తితి దే ప్రోగ్రాం అసిస్టెంట్ జీపిబాబు పర్యవేక్షణలో తితిదే మన గుడి కార్తికమాస వారోత్సవాలలో భాగంగా మలగింపు రోజు చాతుర్మాస వ్రతం ప్రభావ నిరూపణ అంశంపై ఆయన ప్రసం గించారు. ముగింపు కార్యక్రమంలో ఈశ్వరీదేవి మఠం పీఠాధి పతి శ్రీ వీరశివకుమార స్వామి పాల్గొని భక్తులకు ఆశీస్సులు అందించారు. ఇలాంటి ధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలు,భక్తులు చైతన్య వంతులై ధర్మచింతనత భక్తి భావనతా తమ జీవితం ధన్యం చేసుకోవాలని ఆశీస్సులందించారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి,రామిరెడ్డి, పెంచల్ రెడ్డి,నాగిరెడ్డి,ఉమాపతి, భాస్కరరెడ్డి, సురేష్, శేషయ్య, నారాయణస్వామి భక్తులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో వైద్య సేవలు అందిస్తున్నాం

**ఆరోపణలు చేసేటప్పుడు ఆలోచించాలి... నిబంధనల మేరకే వైద్య సేవలు**

## డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ తాము నిస్వార్థం గా నిబంధనల మీరే వైద్య సేవలు నిర్వహిస్తున్నామని, కొన్ని కొన్ని సమయాలలో రోగులకు ఏమైనా జరిగితే బాధలోనూ ఆవేశంలోనూ రోగుల బంధువులు ఆరోపణలు చేయడం తామ అర్థం చేసుకోగల మని, అయితే మిగిలిన వారు కూడా పని గట్టుకొని అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని రాయచోటిలోని వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ తాము ఇక్కడికి వచ్చే ప్రతి పేషెంట్ కి నాణ్యమైన వైద్యం అందిస్తున్నా మని, అందుకు కావలసిన అన్ని సదుపాయాలు ఈ ఆసుపత్రిలో ఉన్నాయని, తాము చేసే ప్రతి వైద్యానికి రుజువులు ఉన్నాయని, ఎక్కడ ఎవరికీ దాపరికం చేయాల్సిన అవసరం లేదని, కానీ కొన్నిసార్లు ఇతర ప్రాంతాలలో వైద్యం చేయించుకుని ఆఖరి నిమిషంలో ఇక్కడికి వచ్చి పేషెంట్ ఇబ్బంది పడితే అందుకు కారణం తామంటూ ఆరోపణలు చేయడం తగదని, ఎందుకంటే వైద్యం కూడా నయం చేయగలిగే పరిస్థితుల్లోనే చేయగలమని ఆయన తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా రాయచోట్లో వైద్య సేవలు నిర్వహిస్తున్నామని అయితే ఇటీవల చోటు చేసుకున్న సంఘటనలు తమకు చాలా బాధ కలిగిస్తున్నాయని, ముందుగానే పేషెంట్ యొక్క బంధువులకు విషయం తెలిపి వైద్యం చేస్తున్న ఎందుకు అసత్య ఆరోపణలు చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వేరే ఆసుపత్రిలో ప్రసవించిన ఒక గర్భిణీ స్త్రీ చివరి నిమిషంలో ఆక్సి జన్ అందక వెంటిలేటర్ కోసం తమ హాస్పిటల్‌కి వచ్చిం దని, మరి చివరి నిమిషంలో తమ హాస్పిటల్ కి వచ్చిన ఎలాగైనా ఆ మహిళను కాపాడాలని వైద్యం చేశామని, కానీ ఆ విష యాన్ని కూడా తప్పుగా ప్రచారం చేస్తూ హాస్పిటల్‌పై చెడు అభిప్రాయం కలి గేలా ఆరోపణలు చేయడం తగదని, తాను హాస్పిటల్ ఏర్పాటు చేసి నప్పటి నుండి ఎంతోమందికి వైద్యం చేశానని, అయితే కొన్ని సందర్భా లలో తాము వైద్యవృత్తిలో నేర్చుకున్న విలువలను కాపాడే సమయంలో తమపై ఆరోపణలు తప్పవని ఆయన బాధను వ్యక్తం చేశారు. దీనికి తోడు ఇటీవల జరిగిన సంఘటనలో పేషంట్ కడుపు లోపల రంధ్రం ఉందని స్కానింగ్‌లో తేలిందని, స్పష్టంగా రోగి బంధువు లకు వివరించి ఆపరేషన్ చేయాలని తెలియజేశామని, వారు ఒప్పుకున్న తర్వాతనే ఆపరేషన్ చేసి అతని ఆరోగ్యం కుదుటపడేలా చేసామని, 20 రోజుల తర్వాత వారు వేరే హాస్పిటల్ కి వెళ్లి తాము వైద్యం సరిగా చేయలేదని చెప్పడం ఏమిటో అర్థం కావడం లేదని, వారు తెచ్చిన రిపోర్టర్లలో కూడా కడుపులో ఎటువంటి లీకేజీ లేదని ఇచ్చారని, మరి తాము ఎక్కడ వైద్యంలో పొరపాటు చేసాము తెలపాలని, రోగి బంధువులు ఆవేశంలోనూ బాధలోనూ ఆరోపణలు చేయడం అర్థం చేసుకోగలం కానీ మిగిలిన వారు కూడా తమ హాస్పి టల్ కు చెడ్డ పేరు వచ్చేలా ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదని, మంచి ఉద్దేశంతో రాయచోటిలో అన్ని వసతులతో ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, మెరుగైన వైద్యం అందిస్తున్నామని, తాము వైద్యం చేయగలము కానీ ఎటువంటి పరిస్థితుల్లోనైనా కాపాడేందుకే ప్రయత్నిస్తామని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా తప్పు ఉంటే ప్రశ్నించొచ్చు గాని తప్పు లేకుండా ఆరోపణలు చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మానవత్వాన్ని చాటుకున్న వేల్పుల రాము



వేముల మేజర్ న్యూస్ : వేముల మండలం స్థానిక అమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ కి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రాములుకి ఆరోగ్యం బాగా లేక పోవడంతో విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) రాములు ఇంటికి చేరుకుని ఆరోగ్యం విశయం తెలుసుకొని రాములు కి ధైర్యం చెప్పారు. ఆదివారం ఉదయం రాములు ఇంటికి పోయి ధైర్యం చెప్పి భరోసాని చ్చారు. అదేవిధంగా వైద్యం కొరకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యకర్తలకు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , పార్టీ నాయకులు అండగా నిలుస్తాం అని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


18 - 11 - 2024 సోమవారం

# వైయస్ భాస్కర్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లో వై.యస్.భాస్కర్ రెడ్డి నివాసంలో ఆదివారం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప. కౌన్సిలర్ కోడి రమణ మర్యాదపూర్వాంగా కలవడం జరిగింది . వాటిలో భాగంగా వైఎస్ భాస్కర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటూ వారితో పలు విషయాలను ముచ్చటించారు అనంతరం వైఎస్ భాస్కర్ రెడ్డి చిన్నప్పను కోడి రమణను కలుసుకోవడం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ వివాహా వేడుకలలో బద్వేల్ ఎమ్మెల్యే డా.దాసరి సుధ



గోపవరం, మేజర్‌న్యూస్: గోపవరం మండలం కాలువపల్లె నందు ముద్దల వెంకటేష్ కుమారుడు వెంకటేష్ వేల్పుల రవిశంకర్ కుమార్తె లక్ష్మి వివాహ వేడుకలకు, ఎన్ఎంఎస్ కళ్యాణ మండపం నందు పోరుమామిల్ల మండలం రేపల్లె వాస్తవ్యులు,సీనియర్ వై.యస్.ఆర్.సి.పి నాయకులు చవ్వా వెంగల్ రెడ్డి కుమారుడు సుభాష్ చంద్ర రెడ్డి వివాహ వేడుకలలో పాల్గొని వధూ వరులను ఆశీర్వదించిన బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధ. వీరి వెంట నియోజక వర్గ బూత్ కన్వీనర్లు అధ్యక్షుడు రమణా రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, బి.కోడూరు మండల అధ్య క్షులు రామకృష్ణ రెడ్డి,యం.పి.టి.సి కుప్పాల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సుబ్బారెడ్డి, మల్లేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై స్పందించిన అధికారులు


కడప రూరల్, మేజర్‌న్యూస్: నగరంలోని 48వ డివిజన్, కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, బుడగజంగం నాయకు లు డి.రాజు, శ్రీరాములు కలిసి గత సోమవారం గ్రీవెన్స్ లో కమిషనర్ ఎం.మనోజ్ రెడ్డి కి "లోహియానగర్ లో కొన్ని సంవత్సరాల నుంచి 8 ప్రమాదకర మర్గబిలాల వల్ల పిల్లలు, వృద్దులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని" ఇచ్చిన వినతికి కమిషనర్ స్పందించారు. కమిషనర్ ఎం.మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధికారులు ఎఈ నాగార్జున, సచివాలయం సెక్రటరీ యస్.రోశయ్య, కాంట్రాక్టర్ ఓబుల్ రెడ్డి కాలనీని సందర్శించి ప్రమాదకర మార్గ బిలాల సమస్యను తీర్చుటకు కృషి చేస్తూ, పనులు చేపట్టడంపై బుడగజంగం కాలనీ, కృపా కాలనీ, లోహియా నగర్ ప్రజలు కమిషనర్ కు, కార్పొరేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ ప్రార్థనలతో పాటు ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలను ఆధ్యాత్మికంగా చైతన్య వంతులుగా చేస్తూ కాలనీ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకపోయి విన్నవిస్తున్నమని అన్నారు. అదే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు పేద ప్రజలు నివసించే కాలనీపై దృష్టి వుంచి ఈ ప్రాంతంలో శాశ్వత పరిష్కారంగా డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేస్తే బాగుంటుంద ని అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికు లు పి.రవితేజ, బుడగజంగం నాయకులు డి.రాజు, డి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న మారని మైలవరం రిజర్వాయర్ దుస్థితి: డివైఎఫ్‌వై




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : గత కొన్నేళ్లుగా పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా మైలవరం జలాశయం దుస్థితి లో ఎటువంటి మార్పు జరగడం లేదని డివైఎఫ్‌వై జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.ఆదివారం డివైఎఫ్‌వై బృందం మైలవరం జలాశయం ఆనకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మైలవరం జలాశయం చూడటానికి సుదూర ప్రాంతాల నుండి పర్యాటకులు,స్కూల్ విద్యార్థులు వస్తువున్నారన్నారు. పక్కనే పర్యాటక ప్రాంతం అయిన గండికోటను చూడటానికి వచ్చి ఇటు మైలవరం జలాశయంను కూడా సందర్శిస్తున్నారన్నారు. కానీ వచ్చిన పర్యాటకులకు,సందర్శకులకు మైలవరం జలాశయం పైన వున్న పరిస్థితి చూసి పలు రకాలుగా వాపోతున్నారన్నారు. కనీసం జలాశయం పైన ఆనకట్టకు సేఫ్టి వాల్ కూలిపోయి ప్రమాదకరంగా వుంది అన్నారు. రిజర్వాయర్ గేట్ల పైన కూడా రక్షణ గోడ లేక ప్రజలు,పర్యాటకులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులకు, భయాందోళనకు గురవుతున్నారు అన్నారు. ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే ఎలా అని అన్నారు.ఆనకట్ట పై రోడ్డు కూడా సరిగ్గా లేదని అన్నారు.రాత్రి సమయం అయితే లైట్లు కూడా లేని పరిస్థితి అన్నారు.అలాగే నైట్ వాచ్మెన్ కూడా జలాశయం పైన కాపలాగా లేరు అన్నారు.గతంలో చాలామంది ఆత్మహత్యలు కూడా జరిగిన సంఘటనలు వున్నాయని అన్నారు.ఇవన్నీ పాలకులకు తెలిసిన, కంటికి కనపడుతున్న పట్టించుకోని దుస్థితి అన్నారు. అధికారులు 88 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు మరమ్మతులకు పంపిన ఇప్పటివరకు అనేక రకాల ఆకులతో గతంలో ప్రతిపాదనలు వెనక్కి పంపారు అన్నారు. మళ్ళీ కొత్త ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు అతి గతి లేదు అన్నారు.కనీసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కూడా నిరాశే మిగిలింది అన్నారు.కావున కూటమి ప్రభుత్వం అయినా స్పందించి మైలవరం జలాశయం ఆనకట్ట,రోడ్లు,గేట్లు,సేఫ్టీ వాల్ ఇతర మరమ్మతులకు నిధులు కేటాయించి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు.కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,నాయకులు సాయి,మహేష్, సురేంద్ర,రాఘవ, నరసింహ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు సిపిఎం పట్టణ మొదటి మహాసభలు జయప్రదం చేయాలని:- సిపిఎం




జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్ : నవంబర్ 19 తేదీ మంగళవారం నాడు జమ్మలమడుగు సిపిఎం పట్టణ 1వ మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని లిసీపీఎం పట్టణ కార్యదర్శి జి ఏసుదాస్‌లి స్థానిక ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలలో పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కోసం వెనుకబడిన ప్రాంతాలకు నిధులు నికరజలాలు పరిశ్రమల కోసం రాబోయే కడప జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా ర్యాలీ ప్రదర్శన ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు. లిపట్టణ , మహాసభలు జయప్రదానికి జమ్మలమడుగు పట్టణ ప్రజానీకం తరలి రావాలని పిలుపునిచ్చారుఅంతేకాక సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ చూపాలనీ తెలుపుతూ ఎన్నికల ముందు టిడిపి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టడంలో విఫలం కనిపిస్తుందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలలో లిరైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేలు, తల్లికి వందనం , విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, యువతకి నిరుద్యోగ భృతి , గృహ మహిళలకి నెలకి 1500, ఉచిత బస్సు సౌకర్యంలి పై స్పష్టత లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఇసుక విధానంలో కూడా ఆచరణలో చాలా గందరగోళం ఉన్నదని ఆయన తెలిపారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలోనే పయనిస్తున్నారని ప్రజల గమనిస్తున్నారని ఆయన తెలిపారు.కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం గతంలో దీక్షలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్రంలో ఎన్డీఏ లో భాగస్వామ్యం అయినా కూడా వెనుకబడిన ప్రాంతాలకు నిధులు పరిశ్రమలు తీసుకురావడంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు ఏ.వినయ్ కుమార్ డి.విజయ్, రాజు , వై.అబ్రహం పాల్గొన్నారు.

# సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా ఇచ్చిన చంద్రబాబు : టిడిపి నాయకులు



నందలూరు మేజర్‌న్యూస్ టిడిపి సభ్యత్వంతో టిడిపి కుటుంబ సభ్యులకు ఒక భరోసా చంద్రబాబు ఇచ్చి సభ్యత్వం చేసు కున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు బీమా ఇస్తున్నారని టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. ఆదివారం నాగిరెడ్డి పల్లి పంచాయతీలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సూచన మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నా మని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సభ్యత్వం చేసుకుం టున్నారని అన్నారు. ప్రజలు చంద్రబాబుకు మద్దతు మేము సభ్యులకు వచ్చా ము మాకు ఇన్సూరెన్స్ అవసరం లేదు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు గా చేరితే చాలు గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గడిలో పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న చంద్రబాబు నాయుడు కు మా మద్దతు తెలిపేందుకే మేము సభ్యులుగా చేరుతున్నామని ప్రజలు అంటున్నారని అన్నారు. ఆరు నెలల్లోనే ప్రజలకు విశ్వాసం నమ్మకం కలిగించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నారా లోకేష్ ఆధ్వ ర్యంలో రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు వైసిపి ప్రభుత్వం లో వెళ్లిపోయిన కంపెనీలను మళ్లీ తిరిగి తెచ్చారని ఆ ఘనత లోకేష్ బాబు దక్కుతుందన్నారు తెలుగుదేశం పార్టీలో చేద్దాం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును మారుద్దాం అని నినాదంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.